1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU

# వెలుగు

RNI : APTEL / 2023 / 89152

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

Good for Health Best for Readers THE POWER OF PEN

సంపుటి : 2 సంచిక : 225 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 12 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 225 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 12 July 2025 PAGES : 8 PRICE : 3/-

## సిద్ధరామయ్యను అవమానిస్తారా?

రాహుల్ గాంధీపై బీజేపీ ఆగ్రహం

ఢిల్లీకి వచ్చిన సిద్ధరామయ్యకు దొరకని రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్

సొంత పార్టీ నేత, సీఎంను అవమానించారని బీజేపీ విమర్శలు

గాంధీ కుటుంబం కర్ణాటక కాంగ్రెస్ నేతలను గతంలోనూ అవమానించిందని ఆరోపణ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 06)

సొంత పార్టీకి చెందిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఢిల్లీకి వచ్చి అపాయింట్‌మెంట్ కోరితే కలవకుండా అవమానిస్తారా? అని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. కర్ణాటకలో కొంతకాలంగా అధికార మార్పిడిపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గురువారం ఢిల్లీకి వచ్చారు. రాహుల్ గాంధీని కలవాలని ప్రయత్నించగా ఆయనకు అపాయింట్‌మెంట్ లభించలేదు. ఈ అంశంపై బీజేపీ స్పందిస్తూ, "మీ పార్టీ నేత, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి మిమ్మల్ని కలిసేందుకు ఢిల్లీ వరకు వస్తే ఆయనకు అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా అవమానిస్తారా?" అని బీజేపీ నేత అమిత్ మాలవీయ ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ నాయకులను గాంధీ కుటుంబం అవమానించడం ఇదే మొదటి సారి కాదని ఆయన ఆరోపించారు. గతంలో వీరేంద్ర పాటిల్‌ను రాజీవ్ గాంధీ అప్రజాస్వామికంగా ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించి అవమానించారని ఆయన గుర్తు -మిగతా 2లో

# రాష్ట్రంలో జనాభా పెరుగుదలపై ఫోకస్ పెట్టాం

మన దేశానికి అతిపెద్ద ఆర్థిక వనరు జనాభానే అన్న చంద్రబాబు

అమెరికాలో ఫర్టిలిటీ రేటు 1.62 శాతమేనన్న సీఎం

జనాభా పెరుగుదలను తాను సమర్థిస్తున్నానని వ్యాఖ్య

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 06)

మన దేశానికి అతి పెద్ద ఆర్థిక వనరు జనాభా అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచంలో జనాభా పడిపోతోందని చెప్పారు. అతి ఎక్కువ జనాభా ఉన్న దేశం భారతదేశం అని అన్నారు. మన దేశ జనాభా 143 కోట్లు కాగా... చైనా జనాభా 130 కోట్లు అని చెప్పారు. అమెరికాలో ఫర్టిలిటీ రేటు 1.62 శాతం మాత్రమేనని.... 2.1 శాతం ఫర్టిలిటీ రేటు ఉంటేనే రీప్లేస్ మెంట్ ఉంటుందని... లేకపోతే రోజురోజుకూ జనాభా తగ్గిపోతుందని తెలిపారు. మన దేశంలో బీహార్ లో ఫర్టిలిటీ రేటు 3 శాతంగా ఉందని, ఏపీలో 1.7 శాతానికి చేరుకుందని చెప్పారు. ఒకప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవారని... ఇప్పుడు ఎక్కువ జనాభా ఉన్న దేశాలకు గౌరవం దక్కుతోందని చంద్రబాబు అన్నారు. గతంలో ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే... స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు లేదనే చట్టాన్ని తాను తీసుకొచ్చానని... ఇప్పుడు జనాభా పెరుగుదలను తానే సమర్థిస్తున్నానని చెప్పారు. రాష్ట్రంలో జనాభా పెరుగుదలపై దృష్టి సారించామని తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవ సదస్సులో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.



## మేం ప్రభుత్వ సంస్థల్ని స్థాపిస్తే.. భాజపా ప్రైవేటు పరం చేస్తోంది: ఖర్గే

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 06)

భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. రాజ్యాంగం నుంచి లౌకికవాదం, సామ్యవాద స్ఫూర్తిని తొలగించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఆరోపించారు. భువనేశ్వర్‌లో శుక్రవారం నిర్వహించిన 'సంవిధాన్ బచావో' కార్యక్రమంలో ఖర్గే మాట్లాడారు. భాజపా నాయకత్వంలో వ్యవస్థలు అతలాకుతలమయ్యాయని మండిపడ్డారు. భాజపా ప్రభుత్వం ప్రజల హక్కుల్ని కాలరాస్తోందని దుయ్యబట్టారు. తమ హక్కుల కోసం దళితులు, ఆదివాసీలు, యువత ఎలా పోరాడాలో తెలుసుకోవాలన్నారు. ఒడిశాలోని ప్రభుత్వ అధికారులు, దళితులపై భాజపా మద్దతుదారులు దాడులకు దిగుతున్నారని, ఇది సరికాదని ఖర్గే హెచ్చరించారు. కాంగ్రెస్ హయాంలో దేశవ్యాప్తంగా -మిగతా 2లో



## 75 ఏళ్లకు రిటైర్మెంట్.. మోదీ గురించేనా? చీఫ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పోస్ట్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 06)

ఎవరైనా సరే 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. దీనిపై కాంగ్రెస్ స్పందిస్తూ ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించింది. మోదీని ఉద్దేశించే భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారని ఎద్దేవా చేసింది. అసలేం జరిగిందంటే.. ఇటీవల మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మోహన్ భాగవత్ మాట్లాడుతూ.. రిటైర్మెంట్‌పై మరాఠా సామ్రాజ్య మొదటి పీష్వా, సంఘ్ సిద్ధాంతకర్త మోరోపంత్ పింగ్లే అభిప్రాయాన్ని ప్రస్తావించారు. "75 ఏళ్ల శాలువా మన మీద కప్పారంటే.. మనం ఒక నిర్దిష్ట వయసుకు చేరుకున్నామని అర్థం. అప్పుడు మనం పక్కకు జరిగి.. వేరే వాళ్లు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలి" అని పింగ్లే వ్యాఖ్యలను భాగవత్ గుర్తుచేశారు. ఇది కాస్తా నెట్టింట చర్చనీయాంశంగా మారింది. ఈ ఏడాది సెప్టెంబరుతో ప్రధాని మోదీకి 75 ఏళ్లు నిండుతాయి. ఆయనను ఉద్దేశించే భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. "పలు అవార్డులు తీసుకొని, విదేశీ పర్యటనలు ముగించుకుని వస్తున్న ప్రధాని మోదీకి ఎలాంటి స్వాగతం లభించిందో చూడండి..! ఈ ఏడాది సెప్టెంబరు 17 నాటికి మోదీకి 75 ఏళ్లు పూర్తవుతాయనే విషయాన్ని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ గుర్తుచేస్తున్నారు. కానీ, భాగవత్‌కు కూడా ఈ ఏడాది సెప్టెంబర్ 11 నాటికి 75 ఏళ్లు నిండుతాయనే విషయాన్ని మోదీ గుర్తు చేయాలి" అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ -మిగతా 2లో

## అత్యయిక స్థితి ఓ చీకటి అధ్యాయం

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 06)

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 1975లో విధించిన అత్యయిక స్థితిని ఓ చీకటి అధ్యాయంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఎంపీ శశి థరూర్ అభివర్ణించారు. అది భారత ఆత్మను గాయపరిచిందని వ్యాఖ్యానించారు. ఆ కాలంలో మితిమీరిన మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చర్యలవల్లే 1977 ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిరస్కరించారని విమర్శించారు. ఎమర్జెన్సీ రోజులను కేవలం చీకటి అధ్యాయంగానే గుర్తుంచుకోకూడదని, దాన్నుంచి పాఠాలను నేర్చుకోవాలని సూచించారు. దేశంలో అత్యయిక పరిస్థితి విధించి ఇటీవల 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఓ మలయాళ పత్రికకు రాసిన వ్యాసంలో థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఎమర్జెన్సీలో క్రమశిక్షణ పేరిట చేపట్టిన చర్యలు సమర్థించలేని క్రూరత్వానికి దారితీశాయి. గ్రామాల్లో బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను సంజయ్ గాంధీ చేపట్టారు. దిల్లీ వంటి నగరాల్లో మురికి వాడలను తొలగించి వేల మందిని నిరాశ్రయులను చేశారు. ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోలేదు' అని పేర్కొన్నారు. 'ఇప్పుడు మనం ఆత్మవిశ్వాసంతో ఉన్నాం. మరింత అభివృద్ధి చెందాం. చాలా రకాలుగా ప్రజాస్వామ్యం బలోపేతమైంది. అయితే ఎమర్జెన్సీ పాఠాలను మరిచిపోకూడదు' అని తెలిపారు. కేంద్రీకృత అధికారం, రాజ్యాంగ రక్షణలు పక్కదారి పట్టించడం.. ఇలా వివిధ రూపాల్లో అది మళ్లీ ప్రత్యక్షమయ్యే -మిగతా 2లో



## రష్యా చమురును డిస్కౌంట్‌లో భారత్ కొనకపోయి ఉంటే..

కేంద్రమంత్రి కీలక వ్యాఖ్యలు

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 06)

ఉక్రెయిన్‌పై యుద్ధం సాగిస్తున్న రష్యాపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ మాస్కో నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై అప్పట్లో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీనిపై న్యూదిల్లీ ఎప్పటికప్పుడు స్పష్టతనిస్తూనే ఉంది. తాజాగా కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి దీనిపై మరోసారి స్పందించారు. రష్యా నుంచి చమురు కొని తాము ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మేలు చేశామన్నారు. లేదంటే అంతర్జాతీయ మార్కెట్లో ధరలు ఆకాశన్నంటేవని తెలిపారు. "రష్యా చమురును ఎన్నడూ ఆంక్షల పరిధిలోకి తీసుకురాలేదు. కేవలం దాని ధరపై మాత్రమే పరిమితి విధించారు. ప్రపంచ చమురు సరఫరా గొలుసు ఎలా ఉంటుందన్న వాస్తవం చాలామందికి తెలుసు. -మిగతా 2లో




## భారత్‌కు నష్టం కలిగిందనే ఒక్క ఆధారం చూపండి.. అజిత్ డోభాల్ సవాల్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 06)

'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ చేసిన దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందని విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాక్ దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందనే విషయాన్ని రుజువు చేయడానికి ఏ ఒక్క ఆధారాన్ని అయినా చూపాలని సవాలు విసిరారు. చెన్నైలోని ఓ కార్యక్రమానికి హాజరైన డోభాల్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాక్‌లోని ఉగ్రస్థావరాలను ఎలా ధ్వంసం చేసిందనే విషయాలను వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ రక్షణ సాంకేతికతను వినియోగించి దాయాదికి ముచ్చెమటలు పట్టించామని అన్నారు. సోషల్ మీడియాలో విదేశీ వార్తాసంస్థలు ఆపరేషన్ సిందూర్‌పై ప్రచారం చేస్తున్న తప్పుడు కథనాలను డోభాల్ కొట్టిపడేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ అది చేసింది.. ఇది చేసిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసిందని మండిపడ్డారు. ఆ దేశంలో ఉగ్రస్థావరాలు ఎక్కడెక్కడ ఉన్నాయనే అత్యంత కచ్చితమైన సమాచారంతోనే భారత సైన్యం దాడులు నిర్వహించిందన్నారు. పాకిస్థాన్‌లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు మాత్రమే బయటకు వచ్చాయి కానీ.. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా లేదని వ్యాఖ్యానించారు. భారత్‌కు చెందిన ఆయుధ -మిగతా 2లో

## వ్యాపారాలకేమో హిందీ కావాలి... మరి హిందీ నేర్చుకోవడానికి ఇబ్బంది ఏంటి?




హైదరాబాదులో రాజ్య భాషా విభాగ స్వర్ణోత్సవ వేడుకలు

హాజరైన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

హిందీ దేశ భాష అని వెల్లడి

హిందీ నేర్చుకుంటే మరింత బలపడతామని స్పష్టీకరణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 06)

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. -మిగతా 2లో

## రౌడీయిజంతో బెదిరించాలని చూస్తే ఊరుకునేది లేదు: పయ్యావుల కేశవ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 06)

రుణాలను అడ్డుకునేందుకు వైకాపా నేతలు కుటిల యత్నాలు చేస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. అనంతపురంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పెట్టుబడిదారులను తప్పుడు మెయిల్స్‌తో అడ్డుకునే -మిగతా 2లో



## మొదటి పేజీ తరువాయి

## సిద్ధరామయ్యను అవమానిస్తారా?

చేశారు. ఇప్పుడు సిద్ధరామయ్యపై కుట్ర పన్ని డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పీఠాన్ని లాక్కోవాలని చూస్తున్నప్పటికీ, రాహుల్ గాంధీ మాత్రం ఈ విషయంపై ఆయనతో చర్చలు జరపడానికి అవకాశం ఇవ్వకుండా అవమానించారని విమర్శించారు. ఇటీవల కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీతో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సమావేశమయ్యారు. అయితే, సిద్ధరామయ్యకు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ మాత్రం లభించకపోవడం చర్చనీయాంశంగా మారింది

## మేం ప్రభుత్వ సంస్థల్ని స్థాపిస్తే.. భాజపా ప్రైవేటు పరం చేస్తోంది: ఖర్గే

160 ప్రభుత్వరంగ సంస్థల్ని ఏర్పాటు చేస్తే.. భాజపా ప్రభుత్వం వాటిలో 23 సంస్థల్ని ప్రైవేటీకరణ చేసిందని మండిపడ్డారు. ఎన్డీయే ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం పని చేయడం లేదని, ప్రైవేటు వ్యక్తులకు వత్తాసు పలుకుతోందని విమర్శించారు.

## 75 ఏళ్లకు రిటైర్మెంట్.. మోదీ గురించేనా? చీఫ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పోస్ట్

పోస్ట్ పెట్టారు. ‘ఒక్క దెబ్బకు.. రెండు పిట్టలు’ అంటూ ఎద్దేవా చేశారు.

ఈ ఏడాది మార్చిలో ప్రధాని మోదీ నాగ్‌పుర్‌లోని ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే మోదీ రిటైర్మెంట్ గురించి చర్చ మొదలైంది. అప్పట్లో దీనిపై శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్‌రౌత్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. “గత 10, 11 ఏళ్లలో మోదీ ఎన్నడూ ఈ కార్యాలయానికి రాలేదు. దేశ నాయకత్వంలో మార్పు రావాలని ఆర్‌ఎస్‌ఎస్ కోరుకుంటోంది. ఆ సంస్థ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించాలని సంఘ్ భావిస్తోంది” అని నాడు రౌత్ వ్యాఖ్యానించారు. అయితే, దీన్ని భాజపా కొట్టిపారేసింది. ఇప్పుడు భాగవత్ వ్యాఖ్యలతో మరోసారి ఈ అంశం తెరపైకి వచ్చింది.

## అత్యయిక స్థితి ఓ చీకటి అధ్యాయం

అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. శశి థరూర్ వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాణికం టాగూర్ తప్పుబట్టారు. ఆయన పేరును ప్రస్తావించకుండా.. ‘ఓ సహచరుడు భాజపా వల్లెవేసే మాటల్లోని ప్రతి పదాన్ని చెప్పడం చూస్తే మీరు ఆశ్చర్యపోక మానరు. పక్షి చిలుకగా మారుతోందా అనిపిస్తోంది. పక్షుల్లో మిమిక్రీ బాగుంటుంది. కానీ రాజకీయాల్లో కాదు’ అని ఎద్దేవా చేశారు.

## రష్యా చమురును డిస్కౌంట్‌లో భారత్ కొనకపోయి ఉంటే..

రష్యా నుంచి డిస్కౌంట్లో వచ్చిన చమురును భారత్ కొనుగోలు చేయడం వల్ల ప్రపంచ మార్కెట్లకు మేలే జరిగింది. లేదంటే చమురు ధరల మోత మోగేది” అని పురి అన్నారు.

“సాధారణంగా రష్యా రోజుకు 9 మిలియన్ బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేస్తోంది. ప్రపంచంలోని అతిపెద్ద ముడిచమురు ఉత్పత్తిదారుల్లో మాస్కో ఒకటి. ఇక, ప్రపంచవ్యాప్తంగా రోజుకు 97 మిలియన్ బ్యారెళ్ల చమురు సరఫరా అవుతోంది. ఆంక్షల కారణంగా ఇందులో 9 మిలియన్ బ్యారెళ్ల సరఫరా ఒక్కసారిగా ఆగిపోతే.. ప్రపంచ వినియోగంలో 10శాతం తగ్గించుకోవాల్సి వస్తుంది. అది అసాధ్యం. అప్పుడు సరఫరా తగ్గడంతో బ్యారెల్ చమురు ధర 120–130 డాలర్లకు పెరిగేది” అని కేంద్రమంత్రి వివరించారు. ఎనర్జీ మార్కెట్‌ను అర్థం చేసుకోలేనివారే ఇలాంటి అంశాలపై మాట్లాడతారని ఆయన దుయ్యబట్టారు.

## భారత్‌కు నష్టం కలిగిందనే ఒక్క ఆధారం చూపండి.. అజిత్ డోభాల్ సవాల్

స్థావరాలపై దేశ సైన్యం చిన్నగీత కూడా పడనివ్వలేదని అన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను, యుద్ధ పరిస్థితులను ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణ రంగానికి అవసరమైన సాధన సంపత్తిని దేశీయంగానే రూపొందిస్తోందని డోభాల్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సుఖోయ్–30 ఎంకేఐ యుద్ధ విమానాల ద్వారా ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగాల లోపలి వరకూ వెళ్లి ఆ దేశానికి చెందిన పలు వైమానిక స్థావరాలను దెబ్బతీశాయన్నారు. పాకిస్థాన్ సైన్యం దిల్లీ లక్ష్యంగా ప్రయోగించిన ఫతాహ్–11 బాలిస్టిక్ క్షిపణులను భారత బలగాలు... గగనతల రక్షణ వ్యవస్థ ఎస్–400తో మధ్యలోనే సమర్థమంతంగా పేల్చివేశాయని తెలిపారు.

## రౌడీయిజంతో బెదిరించాలని చూస్తే ఊరుకునేది లేదు: పయ్యావుల కేశవ్

యత్నం చేస్తారా అని ప్రశ్నించారు. యువతకు మేలు జరుగుతుంటే వైకాపా నేతలు అడ్డుకునే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. తప్పుడు మెయిల్స్ పెట్టి లేఖలు రాసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో రౌడీయిజంతో బెదిరించాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## వ్యాపారాలకేమో హిందీ కావాలి... మరి హిందీ నేర్చుకోవడానికి ఇబ్బంది ఏంటి?

ఐటీ రంగంలో విజయం సాధించడానికి ఆంగ్లం ఎంత ముఖ్యమో, దేశంలో ఎక్కువ మంది మాట్లాడే హిందీని నేర్చుకోవడం వల్ల కూడా అంతే ప్రయోజనం ఉంటుందని ఆయన అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో ఏర్పాటు చేసిన రాజ్య భాషా విభాగ స్వర్ణోత్సవ వేడుకల్లో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, దక్షిణ భారతీయ సినిమాలలో 31 శాతం హిందీ డబ్బింగ్ ద్వారానే ఆదాయం వస్తుందని గుర్తు చేశారు. వ్యాపారానికి హిందీ అవసరమైనప్పుడు, నేర్చుకోవడానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. తన సినిమాలో “ఏ మేరా జహా” అనే హిందీ పాట పెట్టడానికి గల కారణాన్ని వివరిస్తూ, మాతృభాష తెలుగు అయినప్పటికీ, హిందీ దేశ భాష అని చెప్పడానికే అలా చేశానని తెలిపారు. హిందీ నేర్చుకోవడం అంటే మన ఉనికిని కోల్పోవడం కాదని, మరింత బలపడటమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మరో భాషను అంగీకరించడం ఓటమి కాదని, కలిసి ప్రయాణించడమని ఆయన ఉద్ఘాటించారు. విద్య, వైద్యం, వ్యాపారం, ఉపాధి వంటి రంగాలలో భాషా అవధులు చెరిగిపోతున్న ఈ సమయంలో హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమేనని ఆయన అభిప్రాయపడ్డారు.

తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం వంటి మాతృభాషల పట్ల గౌరవం ఉండాలని చెబుతూనే, హిందీని పెద్దమ్మ భాషగా అభివర్ణించారు. ఇంట్లో మాట్లాడుకోవడానికి మాతృభాష ఉండగా, దేశ సరిహద్దులు దాటితే హిందీ రాజ్య భాషగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచం విడిపోవడానికి కారణాలు వెతుకుతుంటే, భారతదేశం మాత్రం ఒకే భాషతో ఏకం కావాలని చూస్తోందని, అది హిందీతో సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

ఒక బెంగాలీ గీతం జాతీయ గీతమైందని, ఒక పంజాబీ దేశం కోసం పోరాడారని, రాజస్థాన్‌కు చెందిన రాణాప్రతాప్ శౌర్యానికి చిహ్నంగా నిలిచారని, తమిళనాడుకు చెందిన అబ్దుల్ కలాం మిస్సైల్ మ్యాన్ అయ్యారని, మద్రాస్ ప్రెసిడెన్సీకి చెందిన వ్యక్తి రూపొందించిన మువ్వన్నెల జెండా దేశానికి తిరంగా అయిందని ఆయన గుర్తు చేశారు. ప్రతి భాషా జీవ భాష, మాతృ భాష అయినప్పటికీ, రాజ్య భాష మాత్రం హిందీయేనని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## పొదిలి కేజీబీవీలో డెంగీ పై అవగాహన ర్యాలీ





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 11)

పొదిలి అర్బన్ పిహెచ్‌సీ డాక్టర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా శుక్రవారం పొదిలి కేజీబీవీ స్కూల్లో డెంగి అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు ముఖ్యంగా ఎస్ యూ ఓ కృష్ణయ్య మూడు విషయములు గుర్తించుకోవలసినదిగా చెప్పారు. ఆ విషయము లో మొదటిది చెక్, నిల్వ నీటిని గుర్తించండి. రెండవది క్లీన్ వాటిని శుభ్రపరచండి. మూడవది కవర్– నీటి నిల్వలకు మూతలు పెట్టడం. అని తెలిపారు. ఈ సందర్భంగా నా ఇంటి , పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుతానన్నారు. దోమల మనుగడకు అనువైన ప్రదేశాలను తొలగిస్తూ డెంగ్యూ వ్యాప్తిని అరికడతానన్నారు. డెంగీ లక్షణాలు గుర్తించినప్పుడు వెంటనే డాక్టర్‌ను సంప్రదిస్తామన్నారు. నా కుటుంబం, స్నేహితులు, సమాజంలో అందరికీ ఈ అవగాహనను కల్పిస్తానని, ఆరోగ్యకరమైన జీవనశైలి పాటిస్తూ డెంగ్యూ నిర్మూలనకు కృషి చేస్తానన్నారు. డెంగ్యూ నివారణ మనందరి బాధ్యత అని ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్‌సీ డాక్టర్ శరత్ చంద్ర, ఎస్‌యూఓ కృష్ణయ్య, హెచ్‌ఏ శ్రీనివాసరెడ్డి, ఏఎన్‌ఎం కె విజయ, రాణి, ఆశాలు పాల్గొన్నారు.

## పొదిలిలో సుపరిపాలనలో తొలి అడుగు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 11)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు పొదిలి బూత్ నెంబర్ 195లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శుక్రవారం కుంచేపల్లి గ్రామ పంచాయతీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వం గత ఏడాదిగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలియజేసే కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్‌ఎస్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్(పండు), తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, మండల యువ నాయకులు దోర్నాల అంజిరెడ్డి, కుంచేపల్లి టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు పేరం చిన్న గోవిందరెడ్డి, జయరాంరెడ్డి, బాదం నాగిరెడ్డి, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు బాదం గోవింద్‌రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొదిలి డిపో ఆవరణంలో ఎంప్లాయిస్ యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవం






(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 11)

పొదిలి డిపో ఆవరణంలో ఎంప్లాయిస్ యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఏ దివాకర్ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఎంప్లాయిస్ యూనియన్ జెండా ఆవిష్కరణ సీనియర్ కామ్రేడ్ ఏడిసి కాలేబు చేశారు. మరో సీనియర్ కామ్రేడ్ ఎడిసి ముల్లా షరీఫ్, ఆర్ వి పద్మ, ఆర్ రమాదేవి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మెయింటెనెన్స్ కమిటీ మెంబర్ కే కొండలరావు, రీజనల్ బాధ్యులు పిఏఎన్ రెడ్డి ఎంప్లాయిస్ యూనియన్ ట్రేడ్ యూనియన్‌గా చేసిన అనేక ఉద్యమ కార్యక్రమాలు సాధించిన ఘనతల గురించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిపో కార్యదర్శి పి ఓబులేసు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేవీ రావు, అసిస్టెంట్ సెక్రటరీ ఎస్ కే భాష, ట్రెజరర్ ఎస్ కే జిలాని, గ్యారేజీ సెక్రటరీ సుబ్బారావు, గ్యారేజీ సిబ్బంది, ఆర్టీసీ ఉద్యోగ సోదర, సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చీమకుర్తి హరిహర క్షేత్రంలో ఘనంగా ఆషాఢ సారె వేడుకలు

### శాకాంబరీ దేవి అలంకారంతో దర్శనమిచ్చిన శ్రీ వాసవి అమ్మవారు

### వాసవి అమ్మవారికి గోరింటాకు, సారె, లక్ష మల్లెలు సమర్పించిన శిద్దా లక్ష్మీ పద్మావతి

### అమ్మవారి ఆషాడ మ్రొక్కులు తీర్చుకున్న మహిళా భక్తులు



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జులై 11)

ఆశాడమాసం సందర్భంగా శుక్రవారం చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో జరిగిన గోరింటాకు పండగ, శాకాంబరీ అలంకారం,లక్ష మల్లెల పూజ వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు సతీమణి శిద్దా లక్ష్మీ పద్మావతి, శిద్దా సుధావళి, శిద్దా కుటుంబ సభ్యులు నేతృత్వంలో జరిగిన గోరింటాకు పండుగలో అమ్మవారి శాకాంబరీ అలంకార వేడుకలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మర్చిపోయిన మన హిందు పండగ సాంప్రదాయాలను నేటి తరాలకు గుర్తు చేస్తూ శిద్దా లక్ష్మీ పద్మావతి ఈ వేడుకలు వైభవంగా నిర్వహించి హిందు పండగ విశిష్టతను, సంప్రదాయాలను చాటి చెప్పారు. ఆషాడమాసం శుక్రవారం జరిగిన గోరింటాకు పండుగ, శాకాంబరీ అలంకారం, లక్ష మల్లెల పూజ సందర్భంగా చీమకుర్తి, దర్శి మార్కాపురం, ఒంగోలు తదితర ప్రాంతల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. గోరింటాకు పండగ విశిష్టతను గురించి తలియచెప్పే రీతిలో పండగ నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం శ్రీ హరిహర క్షేత్రంలో వేంచేసివున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకాలు, విశేష కుంకుమ అర్చన విశేష పూల అలంకారాలు నిర్వహించారు. అనంతరం గోరింటాకుతో శ్రీ వాసవి అమ్మవారి అలంకరణ, శాకాంబరీ అలంకారంతో భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శాకాంబరీ దేవి అలంకారంతో శ్రీ వాసవి అమ్మవారు నయన మనోహరంగా భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. ఆషాడ సారె వేడుకలు పునస్కరించుకొని చిమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శుక్రవారం జరిగిన శ్రీ వాసవి అమ్మవారి ఆషాడ గోరింటాకు పండగ, శాకాంబరీ అలంకార వేడుకలలో మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు క్షేత్రంలో వేంచేసివున్న సర్వ దేవతలకు విశేష పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. వివిధ రకాల, కూరగాయలతో అమ్మవారికి ఇష్టకరమైన పదార్థాలతో పాటు శిద్దా లక్ష్మీ పద్మావతి, సువాసినిలతో కలసి గోరింటాకు స్వయంగా రుబ్బి అమ్మవారికి చీర, రవికే, గాజులు, పసుపు, కుంకుమ, పండ్లు 108 రకాల పదార్థాలు అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారి మహా హారతి అత్యంత వైభవంగా నిర్వహించారు. వాసవి అమ్మవారి కీర్తనలతో చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో సాక్ష్యాత్తు పెనుగొండ శ్రీ వాసవి అమ్మవారి క్షేత్రం తలపించింది. జై వాసవి నినాదంతో శ్రీ హరిహర క్షేత్రంలో భక్త జనసంద్రంగా మారింది. పూజ కార్యక్రమం అనంతరం శిద్దా లక్ష్మీ పద్మావతి ముత్తైదువులకు పసుపు కుంకుమ, గాజులు, ప్రసాదాలు అందచేశారు. ఈ వేడుకలలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా వెంకటేశ్వర్లు, శిద్దా పెద్ద బాబు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సాయి బాబు దంపతులు, శిద్దా ప్రసాద్, శిద్దా బాలాజీ దంపతులు, శిద్దా జయశ్రీ, శిద్దా పుష్పాలత, శిద్దా జయభారతి, ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు సువర్ణ, పల్లపోతు పద్మ, అరుణ, ఆర్యవైశ్య వాసవి మహిళా సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిద్దా వెంకటేశ్వర్లు శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలు,ఉచిత బస్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు హరి వెంకట కుమారాచార్యులు, సుబ్రహ్మణ్యం శర్మ, హరికృష్ణ శర్మ, తదితరులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.









షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక
ప్రకాశం

# 151 సీట్లు ఇస్తే జగన్ తాడేపల్లి ప్యాలెస్‌లో నిద్రపోయాడు

**11 సీట్లు ఇస్తే నెలకోసారి బయటకు వస్తున్నాడు**

**ఒక్క సీటు కూడా ఇవ్వకపోతే ప్రజల మధ్య తిరుగుతాడు**

**కూటమి ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది**

**75 ఏళ్లలో విద్యుత్‌కు నోచుకోని ప్రాంతాలకూ కరెంట్ సరఫరా అందించాం**

**ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జులై 11)
2019 సాధారణ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి 151 సీట్లు ఇస్తే ఐదేళ్ల పాటు తాడేపల్లి ప్యాలెస్ పడుకున్నాడని, గత ఎన్నికల్లో 11 సీట్లు ఇస్తే నెలకు ఒకసారి ప్రజల మధ్యకు వస్తున్నాడని, వచ్చే ఎన్నికల్లో ఒక్క సీటు కూడా ఇవ్వకపోతే ప్రజల మధ్యే ఉంటాడని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఎద్దేవా చేశారు. యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలో శుక్రవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు, ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పుల్లల చెరువు మండలం, ఐ.టి. వరంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులు అర్పించారు. అనంతరం 33/11 కేవీ సబ్ స్టేషన్‌కు మంత్రి భూమిపూజ చేశారు. ఐటి వరంలో ఇంటింటి ప్రచారం చేసి సంవత్సరకాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల వివరాలున్న కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వ హామీల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందుకుంటున్న లబ్ధిదారులతో మంత్రి గొట్టిపాటి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులందరికీ సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నీ అమలవుతాయని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలు ఏడాదిగా అమలు చేస్తున్నామని తెలిపారు. పెన్షన్లను పెంచడంతో పాటు దీపం పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ ఇచ్చామని, ఇంట్లో ఉన్న విద్యార్థులందరికీ తల్లికి వందనం కింద రూ.13000 తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. 67 లక్షల మందికి తల్లికి వందనం పథకంలో భాగంగా ఒకే రోజు రూ.10,000 కోట్లు జమ చేయడం దేశంలోనే ఒక రికార్డు అన్నారు. ఆగస్ట్ నుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్నీ కల్పిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాల తరువాత కూడా ఇంకా విద్యుత్ లేని తండా వాసులకు, ఎస్టీ కాలనీలకు కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తరువాత కరెంట్ అందించామని మంత్రి తెలిపారు. అదే విధంగా టైగర్ రిజర్వ్ ప్రాంతాల్లో కూడా సోలార్, బ్యాటరీ స్టోరేజ్ ద్వారా విద్యుత్ ను అందుబాటులోకి తీసుకు వచ్చామని చెప్పారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఉన్న 12 ఎమ్మెల్యే సీట్లలో ఈసారి కూటమి అభ్యర్థులే విజయం సాధించాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. (తరువాయి 4లో...)

# అధైర్య పడొద్దు... అండగా నేనున్నా !

**మరియమ్మ కుటుంబాన్ని దత్తత తీసుకున్న జిల్లా కలెక్టర్ గోపాలకృష్ణ**



(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, జులై 11)
పేదరికంలో ఉన్న ఆ కుటుంబానికి ‘ నేను అండగా ఉంటాను ’ అని ముందుకు వచ్చారు జిల్లా కలెక్టర్ (ఇన్చార్జి) ఆర్.గోపాలకృష్ణ. ‘ మీ కుటుంబ సర్వతోముఖాభివృద్ధికి బాసటగా నిలుస్తాను ’ అని భరోసా ఇచ్చారు. సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం పేదప్రజలకు, పై స్థాయిలో సంపన్నులుగా ఉన్న 10% ప్రజలు అండగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన పథకం పీ4. ప్రభుత్వ ఆలోచన, ముఖ్యమంత్రి ఆశయ సాధనలో భాగంగా వ్యక్తిగతంగా తాను కూడా పేదలకు అండగా నిలుస్తాను అంటూ ముందుకు వచ్చారు గోపాలకృష్ణ. ఇందులో భాగంగా శుక్రవారం మద్దిపాడు మండలం, మల్లవరం గ్రామంలో ఆయన పర్యటించారు. దళితురాలైన గొల్లపాటి మరియమ్మ కుటుంబాన్ని కలెక్టర్ సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లో కూర్చుని ప్రత్యేకంగా వారితో మాట్లాడారు. తన భర్త చనిపోయారని, కుమార్తె , కుమారుడు ఉన్నారని, కూలి పనులు చేసుకునే తమకు సొంత ఇల్లు కూడా లేకపోవడంతో తల్లిదండ్రుల వద్ద ఉంటున్నట్లు మరియమ్మ ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. వారి కుటుంబ పరిస్థితిని, ఆర్థిక స్థితిని అడిగి తెలుసుకున్న కలెక్టర్ వారసత్వంగా వచ్చిన స్థలంలో కట్టుకోవడానికి తక్షణమే ఇల్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన అదనపు సహాయం కూడా చేస్తానని చెప్పారు. జీవనోపాధి కోసం కిరాణా షాపు గానీ, టిఫిన్ షాపు గానీ ఆసక్తి మేరకు మరియమ్మ ఏర్పాటు చేసుకునేటట్లు సహాయం చేస్తానని కలెక్టర్ తెలిపారు. ఆమె కుమార్తెకు (తరువాయి 4లో...)

# పోలీస్ స్టేషన్ వద్ద లక్షిత్ బంధువుల ఆందోళన

**ముఖ్యమంత్రికి తప్పుడు సమాచారం ఎలా వెళ్లిందని ప్రశ్నించిన బంధువులు**

**మా బాబు లక్షిత్ మృతికి న్యాయం ఎప్పుడు చేస్తారంటూ ఆందోళన**

**తప్పకుండా తొందరలోనే న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన పోలీసులు**





(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 11)
కంభం మండలం లింగోజిపల్లెలో అనుమానస్పదంగా మంగళవారం తప్పిపోయి గురువారం పంటపొలాల్లో లక్షిత్ అనే మూడు సంవత్సరాల చిన్నారి మృతి చెందిన విషయం తెలిసిందే. కాని లక్షిత్ మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్న సమయంలో కొన్ని పత్రికలలో అడవిలో బాలుడు మృతిచెందినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి తప్పుడు సమాచారం ఎలా వెళ్లిందని కంభం పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి పోలీసులను నిలాదీశారు.అసలు మాకు న్యాయం ఎప్పుడు జరుగుతుంది. వివరాలు ఎప్పుడు ఇస్తారు అని అడగగా సీఐ మల్లికార్జున,ఎస్సై నరసింహారావు మీకు పూర్తి న్యాయం తప్పకుండా జరుగుతుందని నేరం రుజువు అయితే దోషులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని, తప్పుడు వార్తలు విని ఆవేశపడవద్దు అని లక్షిత్ బంధువులను సీఐ మల్లికార్జున, ఎస్ఐ నరసింహారావు సముదాయించి పంపించారు.

# వ్యవసాయంలో సాంకేతికతను రైతులు అందిపుచ్చుకోవాలి

**లాభసాటి వ్యవసాయంతోనే అన్నదాతలకు మేలు జరుగుతుంది**

**సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో డ్రోన్ల పంపిణీ**

**పాల్గొన్న మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే ఉగ్ర**

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 11)
ఎన్నికల ముందు చెప్పిన విధంగా హామీలను అమలు చేయడంతో పాటు కూటమి ప్రభుత్వం ముందుగా చెప్పనవీ ఎన్నో చేస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా కనిగిరి లో సుపరిపాలన తొలి అడుగు, ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కనిగిరి, చంద్రశేఖరపురం, వెలిగండ్ల మండలాల రైతుల కోసం మూడు డ్రోన్లను అందజేశారు. ఒక్కో డ్రోన్ విలువ రూ.10 లక్షలు ఉంటుందని... ఇందులో 8 లక్షలు ప్రభుత్వం సబ్సిడీగా భరిస్తుందని తెలిపారు. రైతులు వ్యవసాయంలో ఆధునికతను అందిపుచ్చుకుని



లబ్ధి



పొందాలని సూచించారు. లాభసాటి వ్యవసాయంతోనే రైతులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. అనంతరం కనిగిరి మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. లబ్ధిదారులతో సమావేశమైన మంత్రి... హామీలు, సంక్షేమ పథకాల అమల తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఒక్క ఏడాదిలోనే ఆరోగ్య శ్రీ పథకంలో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.400

4

# విద్యారంగంలో సంస్కరణలు చేపట్టిన ప్రభుత్వం

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 11)
విద్యారంగంలో అనేక సంస్కరణలు చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలను ఖర్చుచేస్తుందని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్.గోపాల క్రిష్ణ పేర్కొన్నారు. నాగులుప్పలపాడు మండలం, అమ్మనబ్రోలు గ్రామంలో గల సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని, ఆంద్రప్రదేశ్ గురుకుల బాలికల విద్యాలయాన్ని శుక్రవారం జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ ఆకస్మిక తనిఖీ చేసారు. తొలుత జిల్లా ఇంచార్జి కలెక్టర్ గోపాల క్రిష్ణ, ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్ ను, స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. అనంతరం స్టోర్ రూమ్‌ను పరిశీలించి స్టాక్ రిజిస్టర్ ప్రకారం సరుకులు ఉన్నాయా లేదా అని క్షుణ్ణంగా పరిశీలన చేసి స్టాక్ రిజిస్టర్ ప్రకారం, స్టోర్ రూమ్ లో సరుకుల నిల్వలు వ్యత్యాసం ఉండటం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తూ ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ ను అప్ డేట్ చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతి గృహం నిర్వహణ పక్కాగా నిర్వహించాలని, సోమవారం నాటికి వసతి గృహం కిటికీలకు దోమతెర మెష్ ఏర్పాటు చేయడం తో పాటు టాయిలెట్స్ మరమత్తులు చేపట్టాలని సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. కంప్లైంట్ బాక్స్ తో పాటు మెనూ చార్ట్ ను వెంటనే ఏర్పాటు చేయాలని అలాగే ఫస్ట్ ఎయిడ్ కిట్ ను కుడా ఏర్పాటు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్, వసతి గృహం సంక్షేమ అధికారిని ఆదేశించారు. వసతి గృహంలో అనువైన ఖాళీ ప్రదేశం ఉందని, కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం జిల్లా ఇంచార్జి కలెక్టర్ గోపాల్ క్రిష్ణ, అమ్మనబ్రోలు లోని ఆంధ్రప్రదేశ్ గురుకుల బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులను సందర్శించి స్కూల్లో చదువు బాగా చెబుతున్నారా, ప్రస్తుతం ఏ లెసన్ చెపుతున్నారు అని (తరువాయి 4లో...)

## చిన్నారి లక్షిత్ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే అన్నా పరామర్శ



(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 11)

కంభం మండలం లింగోజిపల్లి గ్రామంలో 3 ఏళ్ళ వయసున్న చిన్నారి పొదిలి లక్షిత్ 3రోజుల క్రితం అంగన్ వాడి స్కూల్ నుంచి వెళ్లి కనపడక పోగా,నిన్నటి రోజున మృతదేహమై కనిపించడంతో శోక సంద్రంలో మునిగిన ఆ కుటుంబానికి గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు శుక్రవారం స్వయంగా వెళ్లి సానుభూతి తెలిపారు. తీరని వేదనతో కుమిలిపోతున్న లక్షిత్ తల్లిని, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అణ్యం, పుణ్యం ఎరుగని బాలుని అనుమానాస్పద మరణం హృదయాన్ని కలచి వేసిందని ఈ ఘటన పై నిస్పాక్షిక దర్యాప్తు జరగాలన్నారు.

## భూ సేకరణ క్లైయిమ్స్ త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 11)

జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ క్లైయిమ్స్ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ, అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎన్ హెచ్- 565, ఎన్ హెచ్- 216, ఎన్ హెచ్- 544 డి, ఎన్ హెచ్- 167బి, ఎన్ హెచ్- 765, ఎన్ హెచ్- 544 జి, నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ పురోగతి పై సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, ప్రాజెక్టుల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఇంచార్జి కలెక్టర్ సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ల్యాండ్ క్లైయిమ్స్, స్ట్రచర్ క్లైయిమ్స్ క్లియర్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూ సేకరణకు సంబంధించి పెండింగ్లో ఉన్న అవార్డులు పాస్ చేసేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రెవెన్యూ, సంబంధిత ప్రాజెక్టుల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యం మేరకు భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐదో రోజు సుపరిపాలనలో తొలి అడుగు



(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, జులై 11)

మన ఎమ్మెల్యే డా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల హెడ్ క్యార్టర్లో వరుసగా 5వ రోజు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కెనరా బ్యాంక్ బజారులో డోర్ టూ డోర్ తిరిగి కూటమి ప్రభుత్వం ఈ సంవత్సర కాలం లో చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. వారి సమస్యలను తెలుసుకొని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర దృష్టికి తీసుకెళ్లి అవకాశం ఉన్నంత వరకు పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి వై సలోమాన్ రాజు, టీడీపీ నాయకులు కారేంపూడి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ సోము సౌడారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కారెంపూడి కృష్ణారావ్, బద్రి, యూత్ నాయకులు అనిశెట్టి సుబ్బారావ్, ఏవో పందు, రంగస్వామి, తాల్లూరి మాల్యాద్రి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో సంస్కరణలు చేపట్టిన ప్రభుత్వం





ఆరా తీస్తూ విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థుల పాఠ్యాంశాల సామర్థ్యాన్ని స్వయంగా పరిశీలించారు. స్కూల్ యూనిఫార్మ్, షూస్ ఇచ్చారా అని విద్యార్థులను అడిగి తెలుసుకుని ప్రతి విద్యార్థికి కచితంగా విద్యా కిట్ ఇవ్వాలన్నారు. ఎన్రోల్మెంట్ ఎలా ఉంది, ఎ క్లాస్లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు తదితర వివరాలను జిల్లా ఇంచార్జి కలెక్టర్, విద్యాలయం ప్రిన్సిపాల్ను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మెనూను కచితంగా అమలు చేయాలని, అలాగే నాణ్యతతో భోజనం విద్యార్థులకు అందించాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించి, రుచి చూసారు. గురుకుల విద్యాలయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుకున్నారు. విద్యార్థులకు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సిలబస్ పూర్తీ చేయాలని ఆదేశించారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ వెంట సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మా నాయక్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి నిర్మలజ్యోతి, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, విద్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# 151 సీట్లు ఇస్తే జగన్ తాడేపల్లి ప్యాలెస్లో నిద్రపోయాడు





తాము అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నామని, వైసీపీ నేతలు అరాచకమే ధ్యేయంగా పని చేస్తున్నారని తెలిపారు. 175 సీట్లు గెలుస్తామని జగన్ చెప్పిన మోసపు మాటల్ని నమ్మి ఎంతో మంది పందేలు కట్టి ప్రాణాలు కోల్పోయారన్నారు. అటువంటి వారికి విగ్రహాలు పెడుతూ, కారు కింద మనుష్యుల్ని తొక్కించుకుంటూ వెళ్లడమే జగన్ చేసే అభివృద్ధి అని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు. ఇటువంటి అరాచక శక్తుల్ని ప్రోత్సహించాలో వద్దో ప్రజలే తేల్చుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటే ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. సంవత్సరకాలంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు కూడా గమనించాలని కోరారు. యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే ఒక సబ్ స్టేషన్ కు శంకు స్థాపన చేశామని, వచ్చే ఐదు నెలల్లోదీనిని అందుబాటులోకి తెస్తామన్నారు. అదే విధంగా రైతులకు వ్యవసాయంలో విద్యుత్ ఇబ్బందులు లేకుండా మరో రెండు సబ్ స్టేషన్లను కూడా ఏర్పాటు చేస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. యర్రగొండపాలెం నియోజకవర్గాన్ని నా సొంత నియోజకవర్గంలా అభివృద్ధి చేస్తానని, అన్ని విధాలా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గిద్దలూరు, కనిగిరి ఎమ్మెల్యేలు ముత్తుముల అశోక్రెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, దర్శి ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మీతో పాటు పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.





# వ్యవసాయంలో సాంకేతికతను రైతులు అందిపుచ్చుకోవాలి



కోట్లను కూటమి ప్రభుత్వం ఖర్చు చేసిందని మంత్రి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వానికి పేదల ఆరోగ్యం పట్ల ఉన్న చిత్త శుద్ధికి ఇదే నిదర్శనమన్నారు. విద్యుత్ వినియోగం ప్రతి ఏడాది 6 నుంచి 8 శాతానికి పెరుగుతున్నా.... అందుకు తగిన విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం చేనేత, పవర్ లూమ్స్ కు ఇప్పటికే ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. బార్బర్ షాపులకు కూడా త్వరలోనే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తామని మంత్రి ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ 24 గంటలు నిరంతర విద్యుత్ అందించేందుకు సబ్ స్టేషన్లు, కొత్త లైన్లు వేస్తున్నట్లు చెప్పారు. సూర్యఘర్ పథకం ద్వారా సోలార్ విద్యుత్ పథకంలో రాష్ట్ర ప్రజలు భాగమవ్వాలని పిలుపునిచ్చారు. సోలార్ విద్యుత్ వల్ల కరెంట్ బిల్లులు తగ్గడంతో పాటు పవర్ లాసెస్ కూడా అదుపులో ఉంటాయని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు... అండగా నేనున్నా!



క్రాఫ్ట్ వర్క్, టైలరింగ్లో ఆసక్తి ఉన్నట్లు తెలుసుకున్న కలెక్టర్ ఆ రంగంలోనూ రాణించేలా తోడుగా ఉంటానని చెప్పారు. ఇంటర్మీడియట్లో ఆగిపోయిన కుమార్తెను ఆ కోర్సు పూర్తి చేయించేలా చదివిస్తానన్నారు. కుమారుడు పదో తరగతి చదువుతున్నట్లు మరియమ్మ చెప్పారు. పేదరికం నుంచి కుటుంబం బయటపడేలా అవసరమైన సహాయం చేస్తానని వారికి కలెక్టర్ హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా తొలుత నెల రోజులకు సరిపోయేలా కిరాణా సరుకులు, బియ్యం, కూరగాయలను కలెక్టర్ అందించారు. గ్రామంలో శ్మశాన వాటిక సమస్య ఉన్నదని, మురుగు కాలువలు లేవని స్థానికులు ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. శ్మశానవాటిక సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానిక తహసీల్దార్ ఆదిలక్ష్మిని ఆయన ఆదేశించారు. దశలవారీగా గ్రామంలో మురుగునీటి కాలువలను తవ్వించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో జ్యోతిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఆర్డీవో కె లక్ష్మీప్రసన్న, గ్రామ సర్పంచ్ సుబ్బారెడ్డి, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# హక్కులను కాపాడుకుందాం




**రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేయించుకోవాల్సిన బాధ్యత మనందరిదే**
**పాలకులు రాజ్యాంగానికి లోబడే పాలన సాగించాలి**
**ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అత్యున్నతమైనది**
**ఈ నెల 20 నుండి భారత రాజ్యాంగం కనీస అవగాహన అంశం పై వక్తృత్వపు పోటీలు**
**మీడియా సమావేశంలో ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు వెల్లడి**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 11)

భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి, రాజ్యాంగం మనకు అందించిన హక్కులు, బాధ్యతలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు పేర్కొన్నారు. ఒంగోలులోని ఎంసీఏ భవన్ లో ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక, ఓపిడిఆర్, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మీడియా సమావేశం శుక్రవారం నిర్మించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రచించిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26వ తేదీ నుండి అమల్లోకి వచ్చింది అన్నారు. పలు దేశాల రాజ్యాంగాలన్నిటిని పరిశీలించిన పిమ్మట తయారు చేసిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగంగా పేర్కొన్నారు. రాజ్యాంగమే భారత దేశపు ధర్మశాస్త్రమన్నారు. భారత రాజ్యాంగానికి భారత పౌరులందరూ విధిగా అంగీకరించాలన్న నిబంధన ఉందన్నారు. వ్యక్తుల పౌరుల సర్వాంగీన అభివృద్ధి రాజ్యాంగ ధ్యేయమన్నారు. రాజ్యాంగ సభ ఆశించిన తీరులో భారత పౌరులు అభివృద్ధి చెందకపోవడానికి కారణం రాజ్యాంగం సక్రమంగా అమలు కాకపోవడమే నని, సక్రమంగా అమలు చేయించుకోవాలంటే దీని గురించి కనీస అవగాహన కలిగి ఉండటం తప్ప మరో మార్గం లేదన్నారు. భారత రాజ్యాంగం దేశంలోని పౌరులందరికీ ఆరు రకాలైన ప్రాథమిక హక్కులను అందించింది అన్నారు. భారత రాజ్యాంగం సమానత్వపు హక్కు, స్వాతంత్రపు హక్కు, దోపిడీని నివారించే హక్కు, మత స్వతంత్రపు హక్కు సాంస్కృతిక విద్యా హక్కులు, వాక్ స్వాతంత్రం, భావవ్యక్తీకరణ స్వాతంత్రం భారత ప్రజలందరికీ అందించింది అన్నారు. అలాగే ఆదేశిక సూత్రాలలో పౌరుల హక్కులైన ప్రాథమిక హక్కులు కాపాడటానికి, సవ్యంగా అమలు జరపటానికి పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడటం ప్రభుత్వ విధి అని పేర్కొంది 14 లోపు సంవత్సరాల బాల బాలికలకు ఉచిత నిర్బంధ విద్య అందజేయాలని భారత రాజ్యాంగ పేర్కొంది అన్నారు. దేశంలోని సహజ సంపద పై అందరికీ సమాన హక్కు ఉందన్నారు. ఏ కొద్ది మిద్ది చేతిలో సహజ సంపద ఉండటం భారత రాజ్యాంగానికి విరుద్ధమైన చర్య అన్నారు. అయితే నేటి ప్రభుత్వాలు రాజ్యాంగ నిబంధనలు తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా దేశ సంపదను కొద్దిమందికి దోచిపెడుతున్నారన్నారు. ఇది రాజ్యాంగం లోని 39వ ఆర్టికల్ కు విరుద్ధమన్నారు.పౌరుల ఆహార, పౌష్టికాహార, ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ వహించి తగు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పేర్కొన్నారు. అలాగే అందరికీ సమాన న్యాయం హక్కు కల్పించిందన్నారు. దేశంలోని ప్రజలందరూ రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను, బాధ్యతలను ప్రతి ఒక్కరు తెలుసుకున్న నాడే దేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు. అయితే ఇటీవల కాలంలో అధికారంలోకి వచ్చిన కొన్ని రాజకీయ పార్టీలు అధికారంలో తాము ఉన్నాం కాబట్టి తాము చెప్పింది రాజ్యాంగం అని, భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ పాలన సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే పాలన సాగించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజ్యాంగంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించేందుకు, ఆసక్తి పెంచేందుకు ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఒంగోలులోని దేవుడి చెరువు రోడ్డులో గల ఎంసీఏ భవన్లో భారత రాజ్యాంగం కనీస అవగాహన అనే అంశంపై వత్తృత్వపు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు, యువతకు వేర్వేరు విభాగాలలో నిర్వహించే పోటీలలో విజేతలకు జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతిగా రూ. 6 వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 5 వేలు, తృతీయ బహుమతిగా రూ. 4 వేలు, మరో పదికి పైగా కన్సోలేషన్ బహుమతులు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే యువత విభాగంలో ప్రథమ బహుమతిగా రూ. 10 వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 8 వేలు, తృతీయ బహుమతిగా రూ. 7 వేలు, మరో 10కి పైగా కన్సోలేషన్ బహుమతులు అందిస్తున్నట్లు తెలిపారు. బహుమతి మరియు, సర్టిఫికెట్ల బహుకరణ కార్యక్రమం ఆగస్టు మొదటి వారంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ సమాచార హక్కుల కమిషన్ విశ్రాంత కమిషనర్, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక విశ్రాంత కమిషనర్ మాడభూషి శ్రీధర్ చేతుల మీదుగా అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య మాట్లాడుతూ దేశానికి ధర్మశాస్త్రం భారత రాజ్యాంగమే అన్నారు. చదువు, సాంఘిక న్యాయం అందరి హక్కు అని పేర్కొన్నారు. ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగం భారతదేశానిదే అన్నారు. భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభలో అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు అన్నారు. ప్రజలందరూ భారత రాజ్యాంగం మనకు అందించిన ప్రాథమిక హక్కులు, బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ మాట్లాడుతూ రాజ్యాంగానికి కట్టుబడి ప్రభుత్వాలు పాలన సాగించాలన్నారు. సొంత ఏజెండాను ముందుకు తీసుకువస్తే చెల్లదన్నారు. ఇటీవల కాలంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు భారత రాజ్యాంగాన్ని మార్పు చేయాలని ఆలోచన చేస్తున్నాయని, వారి ఆలోచనలు తిప్పికొట్టేందుకు ప్రతి ఒక్కరు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.. రిటైర్డ్ హెడ్మాస్టర్ ధూళిపాళ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఒత్తులతో పోటీలు నిర్వహించేందుకు జిల్లాలోని 120కి పైగా ఉన్నత పాఠశాలలో, కళాశాలలో సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు.



పి టి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ యోగా పేరుతో, ధ్యానం పేరుతో ప్రభుత్వాలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నాయన్నారు. విద్యార్థులకు ప్రజలకు అవసరమైన భారత రాజ్యాంగం పై అవగాహన కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. మరో రిటైర్డ్ హెడ్మాస్టర్ గడ్డం మురహరి రావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి భారత రాజ్యాంగపై అవగాహన కల్పించాలని, విద్యార్థులకు తృత్వపు పోటీలు నిర్వహించడం మంచి కార్యక్రమం అని కొనియాడారు. హరి ప్రసాద్ మాట్లాడుతూ 75 సంవత్సరాల తర్వాత ప్రజలకు భారత రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించాలని కార్యక్రమం తీసుకోవటం శుభ పరిణామం అన్నారు. లెక్చరర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వతృత్వపు పోటీలు నిర్వహించడం మంచి కార్యక్రమం అన్నారు. ఈ పోటీలలో ఎంత ఎక్కువ మంది పాల్గొంటే అంత మంచిదని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమం కరపత్రాన్ని విడుదల చేశారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్
## ఏఐటీయూసీ జిల్లా సమితి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 11)

జిల్లాలోని మున్సిపాలిటీ, కార్పొరేషన్‌లలో పనిచేసే పారిశుధ్య ఇంజనీరింగ్ విభాగాల్లో పని చేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు డిఆర్ఓకి వినతి పత్రం అందించారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డిఆర్ఓకి వినతిపత్రం అందజేశారు ఈ ధర్నాకు ఏఐటీయూసీ నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ కార్మికులను ఎలాంటి షరతులు లేకుండా పర్మినెంట్ చేయాలని, పారిశుధ్య ఇంజనీరింగ్ ఒప్పంద సిబ్బందికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని,ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాల పెంపకై గత సమ్మెలో నాటు ప్రభుత్వంతో అంగీకారమైన అగ్రిమెంట్ మేరకు వేతనాలు పెంచి ఇవ్వాలని ఇంజనీర్గ్ కార్మికులు చాలి చా లని వేతనాలతో కుటుంబాలు గడవక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికీ సంక్షేమ పథకాలు అందించాలని, జిల్లాలోని మున్సిపాలిటీ, కార్పొరేషన్ లలో జనాభా ప్రాతిపదికన కార్మికుల పెంచాలనిపెరిగిన నిత్యావసర వస్తువు లధరలకు అనుకూలంగా కనీస వేతనం 26000 అమలు చేయాలని మున్సిపల్ కార్మికులు పనిచేస్తూ చనిపోయిన రి టైర్మెంట్ అయినా కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని ఒంగోలు నగరపాలక సంస్థలో చనిపోయిన . రిటైర్మెంట్ అయినా కార్మిక బదులు వేరే వారిని తీసుకుంటున్నారని దీని మీద ఎంక్వయిరీ చేయించాలని చనిపోయిన. రిటైర్ మెంట్ అయినా కార్మికులు ఏండ్ల తరబడి నగరపాలక సంస్థకు వారి ఆరోగ్యాలు పణంగా పెట్టి పుర సేవలందించిన కార్మికులు బదులు వారి కుటుంబ సభ్యులను గత ప్రభుత్వంలోని తీసుకున్నారని ప్రస్తుతం ఆ విధానాన్ని అమలు చేయటం లేదని అధికారులు రాజకీయ పార్టీ నాయకులకు అనుకూలం గా ఉంటూ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని, ఈ విషయాలన్నీ సీఎం వారి దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో పనిచేసే ఇంజనీరింగ్ పారిశుద్దే విభాగంలో పనిచేసే వారందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలని అవుట్సోర్సింగ్ కార్మికుల రిటైర్మెంట్ కాలపరిమితి 62 సంవత్సరాల కు పెంచాలని కరోనా టైంలో తీసుకున్న కార్మికులకు ఏపీసీవోఎస్ కార్మికుల వలె వేతనాలు చెల్లించాలన్నారు. మున్సిపల్ ఉద్యోగ కార్మికులపై రాజకీయ ఒత్తిళ్లు తగ్గించేలా తగు చర్యలు తీసుకోవాలని కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని మున్సిపల్ కాలనీలో ఏర్పాటు చేయాలన్నారు. ఈపీఎఫ్ ఈఎస్ఐ సమస్యలు పరిష్కరించాలని కొన్ని మున్సిపాలిటీలలో కోవిద్ టైంలో తీసుకున్న అదనపు కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నాసర్, కిరణ్, కోటయ్య, ఖాసిం వలి, శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ గ్రూపుల పై విచారించాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 11)

ఒంగోలులో ప్రకాశం జిల్లా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ప్రాజెక్టు డైరెక్టర్ పొట్లూరి శ్రీహరిని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ముల్లా మదర్ వలి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలు నగరపాలక పరిధిలోని దివ్యాంగుల స్వయం సహాయక సంఘాల గ్రూపులలో (బోగస్ గ్రూపులు) పలు నకిలీ గ్రూపులు ఉన్నాయని వాటిని విచారించమని కోరారు. కాలయాపన ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దివ్యాంగులకు ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తుంది. అదే క్రమంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా ఒంగోలు నగరపాలక పరిధిలోని దివ్యాంగుల స్వయం సహాయక సంఘాల గ్రూపులకు కూడా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టింది. అయితే తమరు బాధ్యతలు స్వీకరించిన వెంటనే పలు దివ్యాంగ సంఘాలు తమ దృష్టికి ఎన్నో విషయాలను తీసుకు వచ్చిన వెంటనే స్పందించి అవి పరిష్కరిస్తానని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా నేటికి కూడా తమరు పట్టించుకోకపోవడం జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం దివ్యాంగుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయటమే అని భావిస్తున్నామన్నారు. ఒంగోలు పట్టణంలో దివ్యాంగుల స్వయం సహాయక సంఘాల గ్రూపులు ఎన్ని ఉన్నాయి, వాటిలో ఎన్ని ప్రస్తుతం పని చేస్తున్నాయన్నారు.

# ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 11)

మండల కేంద్రమైన ఉలవపాడు జి.వి.యస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం "ప్రపంచ జనాభా దినోత్సవ" కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎల్ సుధారాణి మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా ద్వారా ఏర్పడే మానవ వనరులను ప్రతి దేశము సరైన రీతిలో ఉపయోగించుకుంటూ, సుస్థిర ఆర్థిక అభివృద్ధిని సాధిస్తూ, న్యాయమైన ఆశా జనకమైన ప్రపంచంలో యువతకు వారు కోరుకున్న కుటుంబాలను సృష్టించే అధికారాన్ని కల్పించాలనే దిశగా నడిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డాక్టర్ సి.హెచ్ మాణిక్యరావు, అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం బాబురావు, అధ్యాపక, అధ్యాపకేతర, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# తొలి అడుగు కార్యక్రమం నిర్వహించిన గుడ్లూరు మండల టీడీపీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 11)

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచనలతో శుక్రవారం గుడ్లూరు మండలంలోని రావూరు గ్రామపంచాయతీ నందు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, క్లస్టర్ ఇన్చార్జిలు, ఉమ్మినేని సుబ్బారావు, చిత్తారి మల్లికార్జున, యూనిట్ ఇన్‌చార్జి పోలుగంగు కృష్ణ, గ్రామపార్టీ అధ్యక్షులు, గొల్లపోల హరిప్రసాద్, గ్రామ నాయకులు, గొల్లపోలు సుబ్బారావు, రావూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 17న కారంచేడు నర మేధ స్మారక సభలు నిర్వహించండి

## చీరాలలో జూలై 17న 40 ఏళ్ళ దళిత ఉద్యమం పై సమీక్ష భవిషత్తు కార్యాచరణ

## దళిత నేత నీలం నాగేంద్ర విజ్ఞప్తి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 11)

ఈ నెల 17న భారతదేశ దళితుల ఆత్మగౌరవ ప్రతిఘటన పోరాట పొలికేక కారంచేడు స్మారక సభలు నిర్వహించాలని దళిత బహుజనలకు దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఒంగోలు లో జరిగిన విలేకరుల సమావేశంలో నీలం నాగేంద్ర మాట్లాడుతూ 1985 జూలై 17వ తేదీన కారంచేడు మాదిగలపై అగ్రకుల భూస్వామ్యులు జరిపిన మారణకాండ జూలై 17వ తేదీతో 40ఏళ్లు అన్నారు. భారతదేశంలో కారంచేడు లాంటి ఘటనలు బీహార్, తమిళనాడు ఇతర రాష్ట్రాలలో చాలా జరిగిన ఆ ఘటనలు ఉద్యమ రూపంగా మారలేదు అన్నారు. ఆనాటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వియ్యంకుడైన దగ్గుబాటి చెంచు రామయ్య స్వగ్రామంలో జరిగిన మాదిగల ఊచకోత సంచలనం రేపింది అన్నారు. అప్పటివరకు హేతువాద ఉద్యమ నాయకుడిగా ఉన్న కత్తి పద్మారావు,పౌర హక్కుల ఉద్యమ నాయకుడిగా ఉన్న బొజ్జతారకం కారంచేడు మాదిగల మరణకాండపై స్పందించి దళిత ఉద్యమాన్ని నడిపించి నాయకత్వం వహించారు అన్నారు. చీరాలలోని 18 మాలపేటలు పూటకో పేట నినాదంతో కారంచేడు బాధిత మాదిగలను చేర్చుకొని అన్నం పెట్టి ఆశ్రయం కల్పించారు అన్నారు. కారంచేడు మరణకాండ నుండి దళిత ఉద్యమం అంబేద్కర్ అజెండాగా దళితుల ఆత్మగౌరవ ప్రతిఘటన పోరాటాలకు దిక్సూచి గా మారింది అన్నారు. ఆనాటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం దళిత నాయకులను నాసా కింద అరెస్టు చేసి నిర్బందించిందన్నారు. కారంచేడు నరమేధంపై ప్రజా గాయకుడు గద్దర్. "దళిత పులులమ్మ" అంటూ రచించి ఆలపించిన పాట దళిత జాతి చైతన్య గీతం అయింది అన్నారు. కారంచేడు నరమేధాన్ని కళ్ళకు కట్టినట్లు దళిత పులిలమ్మ పాటను గజ్జె కట్టి ఆడి పాడి జనంలోకి తీసుకువెళ్లాడు అన్నారు. భారతదేశంలో వర్గమే తప్ప కులం లేదన్న కమ్యూనిస్టులు మరియు నక్సలైట్లు కూడా కారంచేడు దళితుల ఉద్యమం కళ్ళు తెరిపించింది అన్నారు. దళిత ఉద్యమంతో కనువిప్పు కలిగిన ఆనాటి పీపుల్స్ వారు కూడా దళితుల పక్షాన తాము ఉన్నాము అంటూ 1989 ఏప్రిల్ 6న దగ్గుబాటి చెంచురామయ్యను కారంచేడు లోని ఆయన ఇంట్లోనే కాల్చి చంపారు అన్నారు. న్యాయ విచారణ జరపకుండా కోర్టులను కూడా మారుస్తూ ఆనాటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కారంచేడు బాధితులకు ఉద్యమానికి చుక్కలు చూపించింది అన్నారు. కారంచేడు బాధితుల పోరాట తరపున కన్వీనర్ తేళ్ల జడ్సన్ మరియు దుడ్డు భాస్కరరావు మరికొందరు ప్రలోభాలకు లొంగకుండా పార్టీల వలలో పడకుండా నిజాయితీగా నిలిచి కారంచేడు ఉద్యమంలో బాధితులతో సాక్షాలు చెప్పించి కారంచేడు హంతక ముఠాలకు శిక్షలు వేయించారు అన్నారు. అగ్రకులాల పార్టీల జెండాలు మోసే దళితులు కారంచేడు ఉద్యమం తర్వాత రాజకీయ పార్టీల "అజెండాగా మారారు అన్నారు."కులం పేరు చెప్పుకోవడానికి సిగ్గుపడి హరిజనులు గిరిజనులు అని చెప్పుకునే వాళ్ళు దళితులమంటూ ఆత్మగౌరవంతో జీవించారన్నారు. కారంచేడు దళిత ఉద్యమం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అన్ని పార్టీల అజెండాగా మార్చింది అన్నారు. అంబేద్కర్ విమర్శించిన బూర్జువా పార్టీలు కూడా అంబేద్కర్ రాజనీతిని రాజ్యాంగాన్ని ఒప్పుకోక తప్పలేదు అన్నారు. కమ్యూనిస్టు పార్టీలు కుల వివక్ష నక్సలైట్ పార్టీలు కుల నిర్మూలన చిరాకురకు బిజెపి కూడా దళిత మోర్చా లాంటి శాఖలను ఏర్పాటు చేయడానికి కారంచేడు దళిత ఉద్యమం కీలకం అన్నారు.కారంచేడు మారణకాండ కు పీపుల్స్ వార్ పక్షాన దగ్గుబాటి చెంచురామయ్యను కాల్చి చంపిన బృందానికి నాయకత్వం వహించిన కారుమంచి ప్రసాద్ సమాధిని కారంచేడు విజయనగర్ కాలనీ బాధితులు గౌరవ సూచికంగా మరణించిన దళితుల శవాలను సమాధి చేసిన రూధిర క్షేత్రంలోనే కారుమంచి ప్రసాద్ సమాధిని కూడా నిర్మించి తమ విశ్వాసాన్ని చాటుకున్నారు అన్నారు. దేశంలో దళితుల జీవన స్థితిగతులను మార్చివేసి ఆత్మగౌరవ ప్రతిఘటన పోరాటాల ప్రతిరూపం అయిన కారంచేడు దళిత ఉద్యమం సందర్భంగా గ్రామ గ్రామాన స్మారక సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈనెల 17న విజయనగరకాలనీలో జరిపే కారంచేడు 40 ఏళ్ల కార్యక్రమాలను జయప్రదం చేయాలని దళిత బహుజన నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, కాకుమాను రవి, తానికొండ ఆనంద్, గోగులమూడి రంజిత్, గర్నెపూడి యెహోను, తదితరులు ఉన్నారు.

## పురుగుమందుల షాపును తనిఖీ చేసిన అధికారులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 11)

పొదిలిలో మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు షాపులను తనిఖీ చేసి విత్తన నమునాలని సేకరంచి పరీక్ష నిమిత్తం లేబరేటరికి పంపారు. ఎరువులు, విత్తనాలు,మరియు పురుగుమందులను రైతులకి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో దేవిరెడ్డి శ్రీనివాసులు విత్తన దుకాణ యజమానులను హెచ్చరించారు. రైతులకు కొనుగోలు చేసే ఎరువులు, పురుగు మందులు, విత్తనాలకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని స్పష్టంగా తెలియజేశారు. కొనుగోలు, అమ్మకాల కు సంబంచిన అన్ని రకాల ఫారం లు అందుబాటులో ఉంచుకొని మాత్రమే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులకి విక్రయించాలని అలా చేయని యెడల సంబందించిన దుకాణం లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రతి షాపులో ధరల పట్టిక, స్టాక్ బోర్డు రైతులకు కనిపించేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## 23వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలి అడుగు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 11)

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశానుసారం ఒంగోలు నగరం, 23వ డివిజన్ గానుగపాలెం, కోట వీధిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. డివిజన్ పరిశీలకులు తాతా ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జి షేక్ కపిల్ భాషా, క్లస్టర్ కో-కన్వీనర్ చావల సుధీర్, డివిజన్ కన్వీనర్ షేక్ అక్బుర్ భాషా, 106 బూత్ ఇంచార్జి అష్రఫ్ అబ్దుల్లా, 23వ డివిజన్ నాయకులు గోపు వీరాంజనేయులు, 107 బూత్ ఇంచార్జి వాయల మల్లిఖార్జున, మున్వర్ భాషా, కుంచాల హనుమంతరావు, ఇమ్రాన్ పాల్గొన్నారు.

## బాలుర బీసీ వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 11)

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం సాయంత్రం పట్టణంలోని ఓవి రోడ్డులో గల బీసీ బాలుర హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ పరిసరాలను, గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న భోజన నాణ్యత, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇదే సందర్భంగా హాస్టల్ సిబ్బందికి ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. విద్యార్థులకు మరింత మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, భోజనం నాణ్యతపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, బెజవాడ ప్రసాద్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యవర్తిత్వం ద్వారా సమస్యల పరిష్కారం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 11)

రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారు ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా వ్యాప్తంగా అన్ని న్యాయస్థానాల్లో నిర్వహిస్తున్న మధ్యవర్తిత్వం ద్వారా సమస్యల పరిష్కారానికి అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఒంగోలు జిల్లా న్యాయస్థానంలో ఏర్పాటు చేసిన స్టాల్ ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఏ భారతి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాయస్థానాల వ్యాజ్యాలను పరిష్కరించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికారుల సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి భాస్కరరావు సీనియర్ న్యాయవాదులు పైనీడి సుబ్బారావు నెల్లూరు సత్య శ్రీనివాసులు సిరిగిరి సరళ గ్రేస్ కుమారి, న్యాయ సేవ సహాయకులు పి సతీష్ పాల్గొన్నారు

## మార్కాపురం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సేఫ్టీ క్లీనిక్ ప్రోగ్రాం




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 11)

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అధికారుల సూచన మేరకు మార్కాపురం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సేఫ్టీ క్లినిక్ అనే ప్రోగ్రాంను నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి అనుమతితో బాలికలకు గ్యాస్ వినియోగం పైన అవగాహన కల్పించారు. పి ఎల్ పి ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ ఇంట్లో ఉన్న గ్యాస్ స్టవ్ యొక్క పనితీరు సిలిండర్ కు గ్యాస్ కు ఉండాల్సిన దూరము గ్యాస్ పైపు యొక్క ఆఖరి వినియోగపు తేదీ, అనేక అంశాల మీద వారికి వివరణ ఇవ్వడం జరిగింది. ఎటువంటి పరిస్థితుల్లోనైనా గ్యాస్ స్టవ్ దగ్గర నుంచి గాని సిలిండర్ దగ్గర నుంచి గాని గ్యాస్ వాసన గనక వస్తుంటే వెంటనే మీ మీ డిస్ట్రిబ్యూటర్ల నెంబరు మీకు ఇచ్చినటువంటి గ్యాస్ బుక్ లో ఉంటుందని వారితో సంప్రదించి వెంటనే సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు. గ్యాస్ వినియోగం చేసేటప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉండాలని వంటలు అయిన వెంటనే గ్యాస్ బటన్ ఆపడంతో పాటు రెగ్యులేటర్ కూడా ఆఫ్ చేయాలని రాత్రి పూట కచ్చితంగా రెగ్యులేటర్ ను ఆపే ఉంచాలని తద్వారా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఇప్పటికే అందుబాటులో ఉన్నటువంటి మెటల్ సిలిండర్ల స్థానంలో ఇప్పటికే ప్లాస్టిక్ సిలిండర్లా సరఫరా వివిధ కంపెనీలు చేస్తున్నాయని ఆ ప్లాస్టిక్ సిలిండర్ల వల్ల సిలిండర్ పేలిపోయే ప్రమాదం ఉండదని భవిష్యత్తులో అందరికీ కూడా కేంద్ర ప్రభుత్వం వారు ప్లాస్టిక్ సిలిండర్ నే పంపిణీ చేసే అవకాశాలు త్వరలో వస్తాయని ఆయన తెలిపారు. మన ఇంటికి గ్యాస్ ను డెలివరీ చేసిన వెంటనే డెలివరీ బాయ్ తోటి అందులో వాషర్ ఉందా లేదా పరీక్షలు చేయాలని తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఎలాంటి ప్రమాదాలు జరగవు అని ఆయన తెలియజేశారు. ఇదే క్రమంలో పాఠశాలకు చెందినటువంటి ముగ్గురు విద్యార్థులు అడిగినటువంటి అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవిచంద్ర, ఫిజికల్ డైరెక్టర్ పిన్నిక జాహ్నవి ప్రియ, పిఇటి రోహిణి పర్యవేక్షించారు.

## 27వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలి అడుగు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 11)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆదేశానుసారం 27 డివిజన్‌లోని 182, బూతు పరిధిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం చేపట్టారు. సూపర్ సిక్స్ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పప్పు శ్రీనివాసరావు, పరిశీలకులు తాతా ప్రసాద్, క్లస్టర్ పాలూరి వెంకటేశ్వర రెడ్డి, కో క్లస్టర్ పీఎస్ బాబు అబ్జర్వర్, రత్న కుమారి, కుర్ర అయ్యప్ప, 182. భూతు ఇంచార్జి వాకాటి వెంకటేష్, డివిజన్ సెక్రెటరీ ఇతడు ప్రభు, సభ్యులు నారాయణ శివ, కరిముల్లా కరవాది సాయి, పాపిశెట్టి సురేష్, తెనాలి హేమంత్, పాలూరి సాయి, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖ ప్రతిష్ట పెంచాలి జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 11)

ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో ఏఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న వి తిరుపతి స్వామి ఆర్మ్‌డ్ రిజర్వ్ సబ్ ఇన్స్‌పెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఐ వి తిరుపతి స్వామి శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. పదోన్నత పొందిన ఆయనను జిల్లా ఎస్పీ అభినందించారు. పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదోన్నతి లభించడం విధి నిర్వహణలో బాధ్యతను మరింత పెంచుతుందని, శాంతిభద్రతల పరిరక్షణలో సాయుధ రిజర్వ్ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని జిల్లా ఎస్పీ తెలిపారు. విధి నిర్వహణలో మరింత నిబద్ధత, అంకితభావంతో పనిచేసి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విధంగా బాధ్యతలు నిర్వహిస్తూ, ప్రజల నమ్మకాన్ని సంపాదించాలన్నారు. విధి నిర్వహణలో శాఖాపరమైన సహకారం అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# గంజాయి లేని ఫ్రీ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం పనిచేస్తుంది

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 11)

గంజాయి లేని ఫ్రీ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని అందులో భాగంగా ఒరిస్సా ప్రాంతం నుంచి వస్తున్న రైళ్లను తనిఖీ చేసి వాటిలో గంజాయి తరలిస్తుంటే పట్టుకునేందుకు ప్రత్యేక టీములు ఏర్పాటు చేశామని సర్కిల్ ఇన్స్పెక్టర్ వుటూరి సుధాకర్ అన్నారు. నగరంలోని రైల్వే స్టేషన్లో ఈగల్ టీ, రైల్వే పోలీస్, జి ఆర్ పి, సివిల్ పోలీస్, డాగ్ స్క్వాడ్, వీడియో కెమెరాతో ఒంగోలు నుండి నెల్లూరు వరకు శునంగా తనిఖీలు చేసేందుకు 15 మందితో బృందాన్ని రైల్లో తనిఖీకి పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజా నివారణ కొరకు రాష్ట్ర పోలీసు యంత్రాంగం ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి ఈపాటికి అనేక ప్రాంతాలలో గంజ అమ్మిన తాగిన తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసులను నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఒరిస్సా









ప్రాంతం నుంచి చెన్నై వెళ్లే వైపు గంజాను తరలిస్తున్నారు సమాచారంతో తనిఖీలు చేశామని అన్నారు. ఎక్కడైనా గంజాయి అమ్మినట్లు, ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అలాంటి వారి పేర్లను గోపికంగా ఉంచి, అమ్మకం దారులపై కేసులు నమోదు చేస్తామని జిల్లాలో కూడా గంజాయి లేని ఫ్రీ జిల్లాగా ఉంచేందుకు జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాలతో ప్రత్యేక టీమ్లు నగరంలో తనిఖీల చేయడం జరుగుతుందని అందువల్ల ఎవరైనా అలాంటి అసాంఘిక కార్యక్రమాల పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ తనిఖీల కార్యక్రమంలో టూ టౌన్ సిఐ మేడా శ్రీనివాసరావు, రైల్వే పోలీసులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు సన్మానం



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జులై 11)

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాకర్ల పాఠశాల నుంచి జరిగిన బదిలీపై వెళ్లినటువంటి ఉపాధ్యాయులకు ఘనమైన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీ సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఈవీ రంగయ్య, యు శ్రీనివాసులు పాల్గొన్నారు. ఎనిమిది సంవత్సరాలపాటు సర్వీస్ పూర్తి చేసిన ఉపాధ్యాయులు పాఠశాలలో అద్భుతమైన ఫలితాలను సాధించి విద్యార్థులను అభివృద్ధి పథంలో నడిపించారని మండల విద్యాశాఖ అధికారి ఈవి రంగయ్య అన్నారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయడం వలన గత సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో ఐదు ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించడం జరిగిందని చెప్పారు. మండల విద్యాశాఖ అధికారి యు శ్రీనివాసులు తెలియజేశారు. అనంతరం బదిలీపై వెళ్లిన నలుగురు ఉపాధ్యాయులు యల్ సలోమి, బి మేరీ కరుణమ్మ, సిహెచ్ వీరనారాయణమ్మ, కే సౌందర్య, కుమారిలకు ఘనమైన సన్మానాన్ని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# ఓఎస్ 15 స్టాల్స్ లైసెన్సీదారులతో సమావేశం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 11)



జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయంలో శుక్రవారం ఓఎస్-15 స్టాల్స్ మీద స్టాల్స్, లైసెన్సీ దారులతో జిల్లా ప్రజా రవాణా అధికారి వారి అధ్యక్షతన సమావేశము జరిగింది. ఈ సమావేశంలో డీవైఈఈ, ఓజీఎల్, ఏఎం, డీపీటీవో, సూపరింటిండెంట్, డీపీటీవో ఆఫీసు వారు, ముగ్గురు ఓఎస్-15 స్టాల్స్ లైసెన్సీ దారులు పాల్గొన్నారు. జిల్లా ప్రజా రవాణా అధికారి మాట్లాడుతూ నెలవారి అద్దె సరిగా చెల్లించ వలయునని, అనధికారికంగా ఆక్రమణలు చేయకుండా తమకు నిర్దేశించిన స్థలము నందే నిర్మాణము చేసుకోవాలన్నారు. అనధికార వ్యాపారము చేయరాదని, వినియోగ దారులనుండి ఎటువంటి ఫిర్యాదులు లేకుండా చూసుకోవాలని తెలిపారు. జిల్లా ప్రజా రవాణా అధికారి, ఒంగోలు వారు మాట్లాడుతూ, క్రొత్తగా టెండరు పిలువ బోవు ఖాళీ స్థలముల యొక్క ప్రతిపాదనలను తెలిపారు. పామూరు బస్ స్టాండ్ నందు, గిద్దలూరు బస్ స్టాండ్ నందు, టంగుటూరు బస్ స్టాండ్ నందు, గిద్దలూరు బస్ స్టాండ్ నందు, పొదిలి డిపో గ్యారేజ్ వెనుక వైపు ఉన్న ఖాళీ స్థలమును యిచ్చుటకు ప్రతిపాదనలు చేశారు. టంగుటూరు బస్ స్టేషన్ ఓఎస్-15 లైసెన్సీ దారుడు మాట్లాడుతూ తనకు కేటాయించిన స్థలము నందు రాత్రి సమయముల యందు అసాంఘిక కార్యక్రమములు జరుగుతున్నవని, వాటిని స్థానిక పోలీసు వారి సహకారముతో మీరు వాటిని జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. స్టాల్స్ నందు ఒకసారి ఉపయోగించు ప్లాస్టిక్ గ్లాసులను, కవర్లను నిరోధించాలని, స్వచ్ఛ ఆంధ్ర నియమ, నిభంధనల ప్రకారం బస్ స్టాండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఎంఆర్పీ రేట్ల బోర్డులను అందరికీ కనిపించు విధంగా ఉంచాలన్నారు ప్రజా రవాణాధికారి సూచించారు. ఎంఆర్పీ రేట్లకు అమ్మాలని తెలిపారు. రాత్రి సమయముల యందు వ్యాపారము చేసుకునేందుకు పోలీసు వారి సూచనల మేరకు స్టాల్స్ నందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

# ఎమ్మెల్యే ఇంటూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరికలు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 11)

వలేటివారిపాలెం చుండి పంచాయతీ కాకర్లపాలెం గ్రామానికి చెందిన బెజవాడ పురుషోత్తం, అమృతమ్మ కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వీరికి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నల్లబోతుల అంకయ్య, బోడ రమణయ్య, నల్లబోతుల కొండలరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, వాటర్ బాటిల్స్, నోటు పుస్తకాల పంపిణీ

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 11)





చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం. అనే నినాదంతో మేక్ ఏ చేంజ్ సొసైటీ కందుకూరు వారి సహకారంతో శుక్రవారం కందుకూరు మండలం ఓగూరులోని ఆది ఆంధ్ర కాలనీ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ప్లేట్లు, వాటర్ బాటిల్స్, నోటు పుస్తకములు, బోధనా సామాగ్రిని అందజేసారు. ఈ సందర్భంగా ఎంఈవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మేక్ ఏ చేంజ్ సొసైటీ ద్వారా ఎన్నో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వారికి అవసరమైన విద్యాసామాగ్రిని వారి సంస్థ ద్వారా అందిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నారని, ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు ప్లేట్లు, వాటర్ బాటిళ్లు, విద్యా సామాగ్రిని అందజేయటం ఎంతో మంచి కార్యక్రమం అని అన్నారు. ఈ ప్రభుత్వం కూడా ఎన్నో సౌకర్యాలు కల్పించి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఇలాగే మేక్ ఏ చేంజ్ సొసైటీ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మేక్ ఏ చేంజ్ సొసైటీ సభ్యులు రవ్వా శ్రీనివాసులు,ఇన్నమూరి శ్రీనివాసులు, కొత్త నరేంద్ర కుమార్, మనోహర్, నూకతోటి మాలిరావు, ప్రధానోపాధ్యాయురాలు ఎస్కె ఆషా, సీఆర్పీ కె శ్రీను, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 11)

రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో భారత ఎన్నికల సంఘం - ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆదేశాల మేరక బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణ (ఎలక్టోరల్ మేనేజ్మెంట్ శిక్షణ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లాలో 108-ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలో 11.07.2025 తేదీన, 4వ బ్యాచ్కి 49 మంది బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ ఈఆర్వో, ఆర్డీవో ఒంగోలు అర్బన్, రూరల్ తహశీల్దార్ ఏఈఆర్వో, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రోన్ కెమెరాల వినియోగం ద్వారా పోలీస్ విధులు

మరింత సమర్థవంతంగా నిర్వహణ
నేరాలను నియంత్రించడానికి, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి,
ట్రాఫిక్ నియంత్రణకు డ్రోన్ కెమెరాతో ప్రత్యేక నిఘా
జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 11)

జిల్లా పరిధిలో లా అండ్ ఆర్డర్, నేరాలు నియంత్రణ, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ మరియు ఇతర పోలీసింగ్ అవసరాల కొరకు ఒంగోలు, శ్రీ ప్రతిభా విద్యా సంస్థ చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌కు అత్యాధునిక సాంకేతికత కూడిన డిజెఐ ఏఐఆర్ 3ఎస్ డ్రోన్ కెమెరాను అందజేశారు. జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు ఒక డ్రోన్ ను బహుకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ డ్రోన్ ను ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ సీఐ విజయ్ కృష్ణకి జిల్లా ఎస్పీ అందజేశారు. జిల్లాలో నేరాలను నియంత్రించే చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా నేరాలు నియంత్రణ, జూద కార్యకలాపాలు మరియు బహిరంగ మద్యపానం ఎక్కడ జరిగినా డ్రోన్ టెక్నాలజీతో పసిగడతామని, ఆయా ప్రాంతాలపై నిఘా పెట్టేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నామని, పోలీసులకు ఒక "డేగ కన్ను" లాగా ఉపయోగపడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులను కఠినంగా ఎదుర్కొంటామని, ప్రజల సహకారంతో నేర నియంత్రణ మరింత సమర్థంగా నిర్వహించగలమన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలను పరిరక్షించడంలో సాంకేతికత యొక్క పాత్ర చాలా ముఖ్యమైనదని, నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు, ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో చైన్ స్నాచింగ్స్, ఈవ్ టీజింగు, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ఏరియాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రాంతాలు, ఇతర నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. విజిబుల్ పోలీసింగ్, వివిధ విఐపిల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుందని, ముఖ్య కూడళ్ళలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తుల కదలికలపై నిఘా పెట్టేందుకు డ్రోన్స్ వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు తాలూకా సిఐ విజయ్ కృష్ణ, నల్లూరి సీతారామాంజనేయులు, నల్లూరి జయప్రకాష్ నారాయణ, ప్రతిభ ప్రిన్సిపాల్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల వద్ద కందులు కొనుగోలు చేయండి

ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జూలై 11)

నియోజకవర్గంలోని కంది రైతుల వద్ద ఉన్న కందులు కొనుగోలు చేయాలని వినుకొండ దాల్ మిల్లర్స్ ను ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కోరారు. శుక్రవారం చీఫ్ విప్ కార్యాలయంలో ఆయన మిల్లర్స్ తో సమావేశమయ్యారు. కందులు ధరలు తగ్గుతున్న నేపథ్యంలో నియోజవర్గంలోని ఐదు మండలాల రైతుల వద్ద ఉన్న కందులను మిల్లర్లు మెరుగైన ధర చెల్లించి కొనుగోలు చేయాలని సూచించారు. రైతులకు, మిల్లర్లకు అనుకూలమైన ధరను మిల్లర్స్ అసోసియేషన్ ద్వారా నిర్ణయించి సోమవారం నుండి కొనుగోలు ప్రారంభించాలని తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని రైతుల వద్ద ఉన్న కందుల నిలువలను వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించి ఆ నివేదిక ప్రకారం డాల్ మిల్లర్స్ ద్వారా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆదేశించారు. సమావేశంలో వినకొండ డాల్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు

ఇచ్చిన మాట నిలబెట్టుకునే విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు
ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం
ఆర్థిక లోటు ఉన్నప్పటికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం
ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు











(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూలై 11)

ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి, సంక్షేమం అమలు చేస్తూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు పట్టణంలోని 3వ వార్డులో శుక్రవారం సాయంత్రం రాజరాజేశ్వరి గుడి ప్రాంతంలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, నియోజకవర్గ పరిశీలకురాలు కె కుసుమ కుమారి పాల్గొన్నారు. ముందుగా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి వార్డు నాయకులు ప్రజలు ఘనంగా స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి కూటమి ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు అమలు చేస్తున్న పథకాలు అందుతున్నాయా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి ఎలా ఉంది. గత పాలనకు కూటమి ప్రభుత్వ పాలకు ఉన్న వ్యత్యాసాన్ని అడిగి తెలుసుకున్నారు. వార్డు పలువురు ప్రజలు సిమెంట్ రోడ్లు కాలువలు సమస్య చెప్పగా ఎమ్మెల్యే స్పందిస్తూ తప్పకుండా సిమెంట్ రోడ్లు కాలువలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఒక అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన వైసిపి మరో మారు అవకాశం లేకుండా అడ్రస్ లేకుండా పోయిందన్నారు. గాలికి వచ్చిన పార్టీ గాలికే పోతుందని, రాష్ట్రాన్ని వైఎస్ జగన్ సర్వనాశనం చేశాడని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలవరం అమరావతితో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారని కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతో ఎన్నో పరిశ్రమలకు ఏపీకి తరలివస్తున్నాయని అభివృద్ధికి మారుపేరుగా ఇచ్చిన మాట నిలబెట్టుకునే విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పెన్షన్లు పెంచి ఇచ్చామని ఇంటికి ఉచితంగా మూడు సిలిండర్లు ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే వారందరికీ తల్లి వందనం ఇస్తున్నామన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థికి మంచి చదువుతోపాటు నాణ్యమైన భోజనం ఉచిత పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు అందిస్తున్న ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం, రైతుల పండించే పంటకు పెట్టుబడి సహాయం కింద అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తున్నామన్నారు.. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు పువ్వాడి కోటయ్య, వార్డు నాయకులు భవనాసి వెంకటేశ్వర్లు, వేముల ఫణీంద్ర, కందల వెంకట్రావు, సుబ్బరాజు, బల్లిపల్లి రమేష్, పొదిలి మార్కు, ఇత్తడి లక్ష్మయ్య, ఇత్తడి సురేష్, కంసాని మయూరి, పోతురాజు పార్టీ నాయకులు ఉన్నం వీరస్వామి చదలవాడ కొండయ్య, ముచ్చు శ్రీను, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, గడ్డం మాలకొండయ్య, మహర్షి శీను, కూనం నరేంద్ర, కల్లూరి శైలజ సవిడిపోయిన వెంకటకృష్ణ, ముచ్చు వేణు, పొడపాటి మాధవ, నాదెళ్ల మధు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# వ్యవస్థల నాశనం, ప్రజల్ని వేధించడం తప్ప జగన్ చేసింది శూన్యం

వినుకొండలో సుపరిపాలన కార్యక్రమంలో చీఫ్ విప్ జీవీ, డీసీసీబీ చైర్మన్ మక్కెన









(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జూలై 11)

రాష్ట్రంలో జగన్ అయిదేళ్ల పాలనలో వ్యవస్థల్ని నాశనం చేయడం, ప్రజల్ని వేధించడం తప్ప చేసింది శూన్యం అని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, డిసిసిబి ఛైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావు అన్నారు. అయిదేళ్ల వారి అరాచకాలు, ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధే తమ సుపరిపాలనకు నిదర్శనంగా చెప్పారాయన. వినుకొండ 9వ వార్డులో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాలపై స్థానికులకు అవగాహన కల్పించి కరపత్రాలు అందించారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకులు రాజ్యాంగ వ్యవస్థలపై దాడులు చేసి, చిన్న కాంట్రాక్టర్లను వేధించారని విమర్శించారు.

ఎన్ఆర్ఈజీఎస్ కింద 2014-19 మధ్య జరిగిన పనులకు రూ.250 కోట్ల బిల్లులను క్లోజ్ చేయడం వారి దుర్మార్గాలకు నిదర్శనం అన్నారు. 3.5 లక్షల మంది చిన్న కాంట్రాక్టర్లపై కక్షగట్టి బిల్లులు నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక వారికి న్యాయం చేయడం మొదలుపెట్టామన్న జీవీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవ, కేంద్రం సహకారంతోనే అది సాధ్యమైందన్నారు. ఇవేగాక వైసీపీ హయాంలో బీసీలు, దళితులు, మైనార్టీలపై దారుణమైన రీతిలో దాడులు జరిగాయని, వైకాపా నేతలు నాడు చూపించిన రప్పారప్పా రాజకీయానికే ప్రజలు వారిని 151 నుంచి 11కి పడగొట్టారని చురకలు వేశారు. జగన్ ఆ విషయం ఇకనైనా గమనిస్తే మేల ని హితవు పలికారు. చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు ఇస్తున్న ఆశీస్సులతో ఎన్డీఏ పాలన మరో 30-40 ఏళ్లు కొనసాగుతుందని, స్వర్ణాంధ్ర లక్ష్యంగా తాము ముందుకెళు_న్నామని స్పష్టం చేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు 16,437 ఉపాధ్యాయ పోస్టులకు పరీక్షలు నిర్వహించామని, త్వరలో నియామకాలు పూర్తవుతాయని తెలిపారు. 20 లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీని నెరవేర్చేలా మంత్రి లోకేష్ విదేశాల్లో పెట్టుబడులు ఆకర్షించి రూ.9.34 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలు సాధించారని, వాటితో 8.5 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. దాదాపు 65వేల కోట్లతో అభివృద్ధి చేస్తున్న ఒక్క అమరావతిలోనే లక్షకు పైగా ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. తెలుగుదేశం గత ప్రభుత్వంలోనే 72శాతం పూర్తి అయిన పోలవరాన్ని కనీసం 2శాతం కట్టని జగన్ అసలు రైతుల గురించి ఏ మొహం పెట్టుకుని మాట్లాడుతున్నారో కూడా అర్థం కాలేదని చురకలు వేశారు. ప్రాజెక్టులను పాడు బెట్టడమే కాకుండా రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వని వైసీపీ ప్రభుత్వం ఇప్పుడు అదే రైతుల పేరిట రాజకీయం చేయాలని చూడడం సిగ్గుచేటన్నారు. స్థానికంగా వినుకొండ పట్టణానికి తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.210 కోట్లు తెచ్చామని, త్వరలో ఇంటింటికీ కనెక్షన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. రామలింగేశ్వరస్వామి ఘాట్‌రోడ్, తారురోడ్డు, గుడి అభివృద్ధితో పాటు వినుకొండను పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దే పనులు చేపడతామని తెలిపారు. సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అందిస్తామని, రాజకీయ వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల తక్షణ, సమర్థ పరిష్కారం అధికారుల బాధ్యత

ప్రజా దర్బార్‌లో వినతులు స్వీకరించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు




(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జూలై 11)

వివిధ అంశాల్లో న్యాయం, ఉపశమనం కోసం ప్రజలు ఇచ్చే అర్జీలు పరిశీలించి తక్షణ, సమర్థ పరిష్కారం చూపడం అధికారుల ప్రాథమిక బాధ్యత అని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. అదే సమయంలో కష్టం చెప్పుకోవడానికి వచ్చే వారి పట్ల అధికారులు, ఉద్యోగులు మర్యాదపూర్వకంగా, మానవతాదృక్పదంతో వ్యవ హరించాలని ఆయన మార్గనిర్దేశం చేశారు. శుక్రవారం తన స్థానిక కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు చీఫ్ విప్ జీవీ. ఈ సందర్భంగా 5 మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలు, అభ్యర్థనలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా దర్బార్‌లో వచ్చిన ప్రతి సమస్యను అత్యంత బాధ్యతతో పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దర్బార్‌లో భాగంగా కొంతమంది బాధితులు భూ సమస్యలు, రేషన్ సమస్యలు, విద్యుత్ సౌకర్యాలపై ఫిర్యాదులు చేయగా, కొంతమందికి వృద్ధాప్య పింఛన్, ఆరోగ్య సంబంధిత సమస్యలపై సహాయం కోరారు. కొందరి సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ప్రతి అధికారి ప్రజల కష్టాలను అర్థం చేసుకుని వెంటనే స్పందించాలని. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగకుండా, సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులన్నింటినీ నమోదు చేసి, వాటిపై చర్యలు చేపట్టే విధంగా ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com